మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## భవిష్యత్తు యువతరానిదే..!

**నిరుద్యోగులను నట్టేట ముంచిన కెసిఆర్ వచ్చే ఎన్నికలలో బొందపెట్టాలి**

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని డికె బంగ్లాలో గద్వా మండలం గోన్‌పాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌నాయకులు భారీ సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆహ్వానించారు. ఈసందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ నిరుద్యోగులను బిఆర్ఎస్ పార్టీ నట్టేట ముంచిందని, కెజి టు పిజి ఉచితవిద్యలేదు, ఇంటికో ఉద్యోగం లేదు, నిరుద్యోగ భృతి లేదు, కనీసం పరీక్షలు కూడాసరిగ్గా నిర్వహించడం రాని ఈ ప్రభుత్వానికి యువకుల సత్తా ఏంటో రాబోయే ఎన్నికల్లో నిరూపించాలన్నారు. ఈ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దొంగ హామీలతో, మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని అన్నారు. మీకు నేను అండగా ఉన్నానని, భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, మీకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. పార్టీలో చేరిన వారిలో ఆంజనేయులు, పెద్ద హనుమంతు, తిమ్మప్ప, చిన్న ఆంజనేయులు, అమరేష్, మద్దిలేటి, నరేష్, చిన్న నరేశ్, మధు, రామకృష్ణ, పవన్, పరుష, హరిష్, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం క్రిష్ణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, గోన్‌పాడు బాబు, పాపిరెడ్డి, పాండు, వంశీ ఉన్నారు.


డికె అరుణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన దృశ్యం

## చిన్నరాజమూర్ అంజనేయస్వామికి వెండిమకరతోరణం..

**దేవరకద్ర, ఆగస్టు31 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ శ్రీ ఆంజనేయస్వామి వారికి బుధవారం రాత్రి కొత్తగా తయారుచేసిన వెండి మకరతోరణాన్ని అలంకరించారు. దాదాపు 7.5కిలోలతో ఈ వెండి మకరతోరణాన్ని ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ సందర్భంగా వెండి మకరతోరణం అలంకారం సందర్భంగా పంచామృతాభిషేకం, మహాఅలంకరకణ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. దీ ంతో స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాక వంశపారపర్య ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


మకరతోరణాన్ని అలంకరించి స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకుడు

## పూరిగుడిసెకు ఎక్కువ.. పెంకుటిల్లుకు తక్కువ..

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్..!


కొల్లాపూర్ మున్సిపాలిటీలో నిర్మాణానికి నోచుకోని డబుల్ బెడ్‌రూం ఇండ్లు

**ఆరు ఏళ్లయినా ముందుకు సాగని కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నిర్మాణం**

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కుక్కల సంసారం..**

**ప్రజల కోసం మంజూరైన 1450 ఇండ్లు ఎక్కడ?**

**సామాన్య ప్రజల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే ఎత్తని వైనం..**

**పాలకుల నిర్లక్ష్యంతో ఆగిన పలు అభివృద్ధి పనులు..**


కొల్లాపూర్‌లో అసంపూర్తిగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనం


కొల్లాపూర్ మున్సిపాలిటీలో నిర్మాణానికి నోచుకోని డబుల్ బెడ్‌రూం ఇండ్లు

**కొల్లాపూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు ఏమో! కానీ కొల్లాపూర్ నియోజకవర్గంలో కనీసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణానికి కూడా నోచుకోవడం లేదు. అసలే వెనుకబడిన కొల్లాపూర్ అందులో ప్రజలకే డబుల్ బెడ్‌రూంల నిర్మాణంలో నిర్లక్ష్యమని అనుకున్నాం. కానీ తీరా! పాలకులు సైతం నిర్లక్ష్యానికి గురవుతున్నారన్న నిజం లేకపోలేదు. ఇది ముమ్మాటికి వాస్తవం కొల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు 2012,13 సంవత్సరంలో విడుదలైన రచ్చబండ ఇల్లు తప్ప! నేటికి కొల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి కూడా నోచుకోవడం లేదు. గత ఎన్నికల ముందు 2017,18 సంవత్సరంలో 1450 డబుల్ బెడ్‌రూం ఇండ్లు నియోజకవర్గానికి మంజూరు అయితే, కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో అలాగే వివిధ మండలాలలో ఏ ఒక్కటి కనీసం బేస్మెంట్ కూడా దాటకపోవడం దారుణం. నిత్యం రాజకీయాలతో మీడియా సోషల్ మీడియాలో వార్తల్లో ఉండే కొల్లాపూర్ నియోజకవర్గం ఎందుకు డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణంలో వెనకబడిందో! పాలకులే సమాధానం చెప్పాలి. సామాన్య ప్రజల ఇండ్ల నిర్మాణం పక్కన పెడితే, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతలైన ఎమ్మెల్యేలకే చెప్పుకోవడానికే సిగ్గుచేటు అంశం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్మాణం అసంపూర్తిగా ఉండడం, 2018 సంవత్సరంలో నిర్మాణం ప్రారంభించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నేటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ముందుకు సాగడం లేదు. క్యాంపు కార్యాలయం నిర్మాణం ప్రభుత్వం దగ్గర నిధులు లేకనా? లేక ప్రజల కంటే ముందు నిర్మించుకోవడం ఇష్టం లేకనా? అర్థం కావడం లేదు. ఏదేమైనా ఐదేళ్ల క్రితం మంజూరైన 1450 డబుల్ బెడ్‌రూం ఇండ్లు, అదే ఐదు సంవత్సరాల క్రితం నిర్మించబడి ప్రారంభానికి నోచుకోని అసంపూర్తి ఎమ్మెల్యే క్యాంపు భవన నిర్మాణం ప్రజలను ఎక్కిరిస్తుంది. నేతకే ఇల్లు లేదు. సామాన్య ప్రజలకు ఇల్లు ఇవ్వగలమా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. పక్క నియోజకవర్గాలలో భవన నిర్మాణం చక చక పనులు పూర్తి చేసుకుని ప్రారంభించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మాత్రం పూరిగుడిసెకు ఎక్కువ! పెంకుటిల్లుకు తక్కువ! అన్న చందంగా తయారైంది. ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుక్కలు సంసారం చేస్తూ మనుష్యులను వెక్కిరిస్తున్నాయి. ఈ ప్రాంత పాలకులు నిత్యం రాష్ట్ర ముఖ్యమంత్రితో సానిహిత్యంగా మెలుగుతూ ఉన్నా కూడా ఎమ్మెల్యే సొంత క్యాంపు కార్యాలయం నిర్మించుకోలేని దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారు.

## సైబర్ నేరాల కట్టడికై సైబర్ వారియర్స్

**వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి**

**వనపర్తి ప్రతినిధి , ఆగస్టు 31 ప్రభాతవార్త:** జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ వారి యర్స్‌ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అధికారులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలను జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో సైబర్ వారియర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. మానవ జీవితం డిజిటల్‌గా మారుతున్న కొద్ది సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. మారుమూల గ్రామాలకు కూడా 5జీ మొబైల్ సేవలను విస్తరింపచేసినందుకు ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచైనా సైబర్ నేరాలు జరుగుతాయని చెప్పారు. సైబర్ వారియర్స్ కిలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పోలీసు స్టేషన్ల రోజు వారీ పనితీరు కోసం ఇప్పటికే 17 ఫంక్షన్‌లో వర్టికల్స్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సెల్ ఇంచార్జి డిఎస్పి, ఉమా మహేశ్వర్ రావు, సిఐ, శ్రీను, జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లో ఎస్సైలు , కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.




శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

## రికార్డులన్నీ పక్కాగా నమోదు చేయాలి..

**నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గురువారం ఉదయం జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు డిస్ట్రిక్ క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్‌బి) కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ డిసిఆర్బీ, ఐటికోర్, క్లూస్‌టీం, కంట్రోల్ రూమ్ మొదలగు ఆఫీసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్‌లో జరిగే క్రైమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను రికార్డు చేయాలని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచనలు చేశారు. ఐటికోర్ టీం పోలీసులు పోలీస్ స్టేషన్‌లో సాంకేతికపరమైన ఇబ్బందులు తెలుసుకుని వారికి తగిన సలహాలు, సూచనలు ఇస్తూ పోలీస్‌స్టేషన్‌లో వారికి అవసరమైన సమయంలో అందుబాటులో ఉండాలని సాంకేతికపరంగా పూర్తి సహకారం అందించాలని ఐటి కోర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో జరిగే క్రైమ్ హత్యలు, దొంగతనాలు, దోపిడీలు జరిగినప్పుడు క్లూస్ టీం పోలీసులు సాంకేతికంగా దొంగతనాలు, నేరాలను ట్రేస్ చేయాలని వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. కంట్రోల్‌రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటూ జిల్లాలో అత్యవసర సమయాల్లో ప్రజలు చేసే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన కలిగి ఉంటూ దయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు వేగవంతంగా స్పందించి లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు సిబ్బంది అందరు క్రమశిక్షణతో, నీతి నిజాయితీ నిబద్ధతతో ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు చేయాలని తెలిపారు. నూతన సాంకేతిక వ్యవస్థపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్‌బాబు, డిసిఆర్బీ ఎస్సై సునిత, ఎస్బీ ఎస్సై సురేష్, ఐటికోర్, క్లూస్‌టీం, కంట్రోల్ రూమ్ పోలీసులు పాల్గొన్నారు.


వార్షిక తనిఖీ చేస్తున్న ఎస్పీ

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**క్రమశిక్షణతో పనిచేస్తే ఎంతో భవిష్యత్ ఉంది**

**ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**

**మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, గడిచిన 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని అన్ని రంగాలకు సంక్షేమ ఫలాలు అందించామని ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండలం చిన్నదరపల్లి, చిర్మల్‌కుచ్చా తండాలకు చెందిన సుమారు 100 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో మహబూబ్‌నగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువాలను కప్పి స్వాగతించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు, రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు, రైతు భీమాను అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం అన్నారు. పెన్షన్లు, దళితబంధు లాంటి పథకాలు అమలు చేసి అండగా నిలిచారన్నారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకంను పూర్తిచేసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. గతంలో మహబూబ్‌నగర్ ఎలా ఉంది. ఇప్పుడు ఎలా అభివృద్ధి సాధించింది. మహబూబ్‌నగర్ జిల్లాకు ఎన్నో కంపెనీలు వస్తున్నాయన్నారు. ఇక్కడే స్థానికంగా వేలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. బిఆర్ఎస్‌పార్టీలో ఎంతో భవిష్యత్తు ఉందన్నారు. కార్యకర్తలు అభి వృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ టౌన్ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ లక్ష్మణ్‌నాయక్, చిర్మల్‌కుచ్చాతండా నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు లక్ష్మణ్ నాయక్, హనుమంతు, శంకర్, ఎరుకలి కృష్ణయ్య, వెంకటరాములు, భోజ్యానాయక్, రాములు, జిన్యానాయక్, గోపి, పవన్, అశోక్, బాలు, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ శంకర్, నరేష్, వెంకటేష్, బాబు, లక్ష్మణ్ నాయక్, శ్రీనునాయక్, వెంకటేష్, విజయ్, బిజెపినాయకులు మంగలిఆంజనేయులు, అనుమోని వెంకటరాములు, రమేష్‌గౌడ్, ఎద్దుల శ్రీను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ప్రతిపక్షనేత భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం..

**పలికిన జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు**

**ఎర్రవల్లి చౌరస్తాలో ప్రతిపక్ష నేతకు రాఖీ కట్టిన మహిళలు**

**ఇటిక్యాల, ఆగస్టు31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ఆరు నెలల పాటు ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి జాతీయ రహదారిపై వెళ్తుండగా ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌రెడ్డి, శంకర్, విజయ్‌కుమార్, అలాగే స్థానిక ఇటిక్యాల మండల నాయకులు, అలంపూర్ యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ఎర్రవల్లి సర్పంచ్ రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రుక్మానందరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిపక్షనేత ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో జాతీయ రహదారిపై ఆయనకు స్వాగతం పలికి కాంగ్రెస్ నాయకులు పెద్ద గజమాలతో సత్కరించి సన్మానించారు. అలాగే గురువారం రాఖీ పండగ సందర్భంగా మహిళలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక ఎర్రవల్లి కొత్త మండలం ఏర్పాటు కోసం తనవంతు కృషి చేశారని ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పుటాన్‌దొడ్డి మంద జగన్నాథం, వెంకటేష్, రుక్మానందరెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


భట్టి విక్రమార్కను స్వాగతించి గజమాలతో సత్కరించిన జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు

## తెలంగాణ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి..

**తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్‌దే**

**నసరుల్లాబాద్ తండా పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 31 ప్రభాతవార్త :** తండాలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం నసరుల్లాబాద్ తండాలో ఎమ్మెల్యే పర్యటించారు. తండాలో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ భవనానికి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలుగా తండాలను ఎవరు పట్టించుకోలేదని తండాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వాటిని గ్రామ పంచాయతీలుగా మార్చి క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేయాలనేదే సీఎం కెసిఆర్ ఉద్దేశ్యం అన్నారు. మిషన్ భగీరథతో తాగునీటితో పాటు రహదారులను అభివృద్ధి చేయడం తో రవాణా వ్యవస్థ కూడా మెరుగైందన్నారు. గతానికి ఇప్పటికి జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని పనిచేసే ప్రభుత్వం వెన్నంటే నిలవాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. మహిళామణులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత...**

జడ్చర్ల మున్సిపాలిటీ ఫోటోగ్రాఫర్ రాజేష్ సతీమణి స్వరూపరాణికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 70 వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే గురువారం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, నాయకులు శంకర్ నాయక్, శ్యామ్, కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షా బంధన్


మంత్రికి రాఖీ కడుతున్న సోదరి


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమనులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** భారతీయ సంస్కృతిలో అనుబంధాలకు, పండుగలకు ప్రాధాన్యతనిస్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి నీవు నాకు రక్షా, నువ్వు నాకు రక్షా అంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి స్వగృహయంలో సోదరీలు యశోదమ్మ, రామేశ్వరమ్మలు ఎమ్మెల్సీకి రాఖీ కట్టారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని ఆమె సోదరి ఇందిర రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల మమతానురాగాల ప్రేమానుబంధాలను చాటి చెప్పే పండుగ రాఖీ అని, అక్కాచెల్లెళ్లు అందరు సంతోషంగా ఉండాలని, సమాజంలో సాటి మహిళలందరి మనం సోదరీమణులుగా గౌరవించాలన్నారు. అదే విధంగా రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపి దీవెనలు అందుకుంది.

**మున్సిపల్ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు... మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం**

అన్నచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్ష బంధన్ అని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. తనకు రక్షణగా ఉండాలని, అప్యాయతతో ప్రతి సోదరి తన సోదరుడికి రాఖీ కడతారని ఆయన తెలిపారు. అందుకు ప్రతిగా సోదరి క్షేమం కోరుతూ అండగా ఉండటమే రక్షబంధన్ అర్థమని ఆయన వివరించారు. అక్కాచెల్లెళ్లు, అన్నతమ్ముళ్ల చేతికి కట్టే పవిత్ర బంధనం రాఖీ, ప్రేమానురాగాలను, ఒకరి పట్ల ఒకరి బాధ్యతను, రక్షణను గుర్తు చేసే పవిత్ర దారమని అభివర్ణించారు. రాఖీ పౌర్ణమిని అందరు ఆనందోత్సవాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధ నిర్వహించుకోవాలని సూచించారు. కల్వకుర్తి మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**రాఖీ కట్టుకున్న ఎమ్మెల్యే ఆల..!!**

**భూత్పూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు, అనుబంధాలకు ఆనవాలంగా నిలుస్తూ వస్తున్న రాఖీ పండగ వేడుకలు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగృహంలో ఆనందాలు వెదజల్లాయి. ఎమ్మెల్యే సోదరీ మణులు గీతా, వినీలా, సుచరిత, శ్రీలతలు తమ సోదరుడైన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టి సోదరుని ఆశీర్వాదం తీసుకున్నారు. పరస్పరం స్వీట్లు తినిపించుకుని ఆనందం వ్యక్తం చేశారు.


భట్టి విక్రమార్కకు రాఖీకట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు


ఎమ్మెల్సీకి రాఖీ కడుతున్న సోదరి


ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి ఇందిర




ఎమ్మెల్యే ఆలకి రాఖీ కడుతున్న సోదరి, సోదరీమనులు

## ఎన్నికల ఏర్పాటుపై సంపూర్ణ అవగాహన పొందాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఛాంబర్‌లో నోడల్ ఆఫీసర్లు, శిక్షణ ఎన్నికల ఖర్చు కంప్లైంట్స్, తదితర వాటిపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ నలుగురు సభ్యులు ఉండి మూడు షిఫ్టులుగా పని చేస్తారని తెలిపారు. గతంలో 20 కేసులు నమోదయ్యా యని, వీడియో సర్వేలెన్స్ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌కి విడియో గ్రాఫర్ ఉంటాడని - మిగతా2లో..


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ప్రతి చేనేత మగ్గమును జియోట్యాగ్ చేయించడం వల్ల ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో చేనేత హ్యాండ్లూమ్ జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని సొసైటీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సొసైటీలో సభ్యత్వాలు పెంచి వాటిని ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కొత్త సభ్యులను చేర్పించి సొసైటీలను ఏర్పాటుచేయాలన్నారు.



ప్రభుత్వం నేతన్న భీమా పథకం అమలు చేసిందని ఎవరైనా చేనేత కార్మికులు మరణిస్తే రూ.5లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు (373) మగ్గాలు పథక కింద నమోదు చేయబడ్డాయి. (45)చేనేత కార్మికుల వ్యక్తిగత బ్యాంకుఖాతాలకు రూ.45.80లక్షలు బదిలీ చేయబడ్డాయి. నగదుక్రెడిట్ పరిమితి, ప్రధానమంత్రి ప్యూవర్స్ ముద్ర పథకం, అమలు చేస్తారని తెలిపారు. ఆచార్య కొండ లక్ష్మణ్‌బాపూజీ అవార్డును గంజిమణెమ్మకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత జౌళిశాఖ ఏడి బాబు, డిఆర్‌డిఎ గోపాల్‌నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది..

**డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి**

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను సరిగ్గి 100 రోజుల్లో అమలుపరుస్తామని మాట ఇచ్చి ప్రస్తుతం ఆ మాటను నిలబెట్టుకుంటుంది.రాబోయే తెలంగాణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించిన హామీలను తప్పకుండా నెరవేర్చే తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు గాను ఏఐసిసి నాయకులకు, కర్ణాటక ప్రభుత్వానికి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి, నారాయణపేట మండల అధ్యక్షుడు సదాశివరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ సుధాకర్, కౌన్సిలర్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు రవిందర్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.



## గోవులను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి..

**శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు**

**పెబ్బేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోవులను జాతీయ ప్రాణిక ప్రకటించాలని శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో శ్రావణమాసం రాఖీ పౌర్ణమి సందర్భంగా గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గోవుకు ఓ ప్రత్యేకమైన స్థానం కల్పించారని మన పూర్వికులు వారు మనకు అందించిన సంపదగా భావించి గోసంరక్షణ చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. గోవులను రక్షించుకుంటే మనకు మనమే రక్షించుకునట్లేని మానవుని మనుగడ సరైన రీతిలో సాగాలంటే గో సంరక్షణ తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి రామకృష్ణ శర్మ, రమేష్, పద్మ, అలివేల, చెన్నయ్య, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికైన గోళి శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం...

**కల్వకుర్తి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గోళి శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్ గోళి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు పార్టీకి ఎంతో విధేయుతగా ఉంటూ ప్రతి కార్యకర్తకు, ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉన్నారని, వారికి పదవి రావడం ఎంతో ఆనందనీయమన్నారు. సన్మానించిన వారిలో ఆమనగల్లు వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నారునాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుఖాన్, నార్లక్ తిరుపతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రూపం వెంకటరెడ్డి, సతీష్, కిరణ్, సుమన్‌నాయక్, వస్సుల శ్రీరామ్ తదితరులు ఉన్నారు.



## ఎన్నికల ఏర్పాటుపై సంపూర్ణ అవగాహన పొందాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

తెలిపారు. గతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఎంత సీజ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. సెక్టోరియల్ అధికారి ఎన్నికల శిక్షణ పొందాలన్నారు. వి.వి.ప్యాట్ కంట్రోల్ యూనిట్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ట్రైనింగ్ తదితర విషయాలపై సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ అశోక్‌కుమార్, ఎన్‌డిసి రాజేందర్‌గౌడ్, డిఆర్‌డిఓ గోపాల్, కో ఆపరేటివ్ అధికారి, డిపిఆర్ఓ రషీద్ పాల్గొన్నారు.

## రక్షాబంధన్ పండగ వేడుకలు నిర్వహించిన కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** తోడబుట్టిన అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షా బందన్ పండగ వేడుకలు కలెక్టర్ వల్లూరు క్రాంతి నిర్వహించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో రక్షా బంధన్‌ను పురస్కరించుకుని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల సదనం చిన్నారులు నీవు నాకు రక్ష నేను నీకురక్ష మనం దేశానికి రక్ష అంటూ బేటీ బచావో బేటీ పడావో పేరిట తయారు చేసిన రాఖీలను కలెక్టర్ వల్లూరు క్రాంతికి చిన్నారులు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎఎస్పికి చిన్నారులు రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముసాయిదాబేగం, డిపిఆర్‌ఓ చెన్నమ్మ, డిసిపిఓ నరసింహ, సూపరింటెండెంట్ సుధారాణి, ఐసిపిఎస్ సిబ్బంది సురేష్, లక్ష్మి, పద్మ, రమణ, దివ్య, బాలసదనం, సిబ్బంది లక్ష్మి, నిర్మల బాలసదనం చిన్నారులు పాల్గొన్నారు.



కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు రాఖీలు కడుతున్న చిన్నారులు

# మన్యంకొండలో వైభవంగా కళ్యాణమహోత్సవం..!

- సాంప్రదాయరీతిలో అమ్మవారి తలంబ్రాల ఘట్టం
- అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి దంపతులు
- భక్తిపారవశ్యంతో పులకించిన భక్తులు

**దేవరకద్ర, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి పౌర్ణమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న మండపం స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మద్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామశ్చరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది. అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.



అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న చైర్మెన్ అళహరి



కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..** మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామిదంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, ప ర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలలో గెలుపును భీరంకు జన్మదిన కానుకగా ఇద్దాం:బిఆర్ఎస్ నాయకులు

## ఘనంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వీపనగండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా వీపనగండ్ల మండలంలోని వీపనగండ్ల మండల నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, ప్రజలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతే రాజు అనే నానుడిని నిజం చేస్తూ రైతుల కోసం 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు రుణమాఫీ, వంటి సంక్షేమ పథకాలతో లబ్ధి పొందారాని వారు అన్నారు. అదేవిధంగా మహిళల కోసం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, కెసిఆర్ కిట్, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రాల నుండి పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం వంటి ఎన్నో పథకాల చేపట్టారని, వికలాంగులకు 4000రూపాయలు పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తుందని, నిరుద్యోగులకు డీఎస్సీ, టీఎస్పి ఎస్సీ ద్వారా (గ్రూప్స్) ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి ఖాళీల నియామకం చేపడుతుందని, ఆర్టీసీ కార్పొరేషన్ ఉద్యోగులను ప్ర భుత్వం అని తెలిపారు. విద్యార్థులకోసం గురుకుల పాఠశాలలు కేటాయించి కార్పొరేట్‌పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారని అన్నారు. దేశంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది ఒక కేసీఆర్ ప్రభుత్వమేనని నాయకులు అన్నారు. గిరిజ నులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చారని, తండాలను గ్రామపంచాయతీలు గ మార్చింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, వీపనగండ్ల గ్రామ ఎంపీటీసీ జి.భాస్కర్ రెడ్డి, వివిధ గ్రామ సర్పంచులు విజయ్ కుమార్, రమేశ్వర్ రావు, సంగినేనిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వేణుమాధవ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వి.సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, ఏతం బలస్వామి, ఎం.వెంకటయ్య, జి.కర్ణాకర్ రెడ్డి, డి.మోహన్ గౌడ్. యం.డి.రజాక్, జె.నారాయణ, ఏలూరి కురుమయ్య, వీపనగండ్ల మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# బాధితులుగా మారుతున్న శ్రామికులు..

## చిత్తనూరు కెమికల్ ఫ్యాక్టరీ రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** చిత్తనూరు ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని జరుగుతున్న నిరవధిక రిలే ధర్నాలు ఈ రోజుకు 62 రోజులకు చేరుకున్నాయి. ఆ సందర్భంగా ధర్నా శిబిరానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు మద్దతు ఇచ్చి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ చిత్తనూరు ఇథనాల్ కంపెనీ యజమానులు దొంగల్లాగా లోపల లోపటనే కంపెనీని నడిపిస్తున్నార న్నారు. కంపెనీలో పనిచేసే శ్రామికులు గాయాల పాలైనా, కెమికల్స్ వల్ల వారికి కళ్లు పోతున్నా ఎవరు పట్టించుకునే వారే లేకుండా పోయాం న్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించి కంపెనీ యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ ధర్నాలో కెఎన్‌పిఎస్ నాయకులు బండారి నర్సప్ప, కె. మహదేవ్, రైతు నాయకులు యు. రామచంద్రయ్య, యు. మధు, అల్లీసాబ్, చిత్తనూరు యు వక మండలి నాయకులు పి. మురళి, ఇర్ఫాన్ పటేల్, బన్ని యాదవ్, మహ్మద్ రఫి, బండారి రామచంద్రయ్య, బండారి నరెందర్, పర్దీపురం నర్సప్ప, బండారి వెంకటయ్య, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలి..

**అమరచింత, ఆగస్టు 31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించాలని బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేరువరాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు, క్యామ భాస్కర్ కార్యకర్తలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలు చేస్తున్న ఉజ్వల దీపం సిలిండర్ ధరలు 400 తగ్గించిన సందర్భంగా గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో బిజెపి కట్ట దగ్గర ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిధులతో అభివృద్ధి చేసిన పథకాలను ప్రచారం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో తెలంగాణ రాష్ట్రంలో రోడ్లు, బ్రిడ్జిలు , ఆయుష్మాన్ భారత్, రైతు కిసాన్, మహిళలకు వంట గ్యాస్ సిలిండర్లు అనేక సంక్షే మ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోడీ ప్రభుత్వమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, సిద్ధిరాములు, కొంగరి భాస్కర్, హమాలి రవి, శ్రీనివాసులు, రాకేశ్ శెట్టి , నామాల రవి, రాధమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

# కురుణించని వరణుడు...అందోళనలో అన్నదాతలు..

- జాడలేని వర్షాలతో.. ఎండిపోవడానికి సిద్దంగా పంటలు
- మోఖచాటేసిన వర్షాలు - ఈ ఏడాది ఆలస్యంగానే రుతుపవనాలు

**దేవరకద్ర, ఆగస్టు 31 ప్రభాతవార్త:** వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు అందోళన చెందుతున్నారు.జులైలో జడిపించిన వరణుడు..ఆగస్టులో కరుణించలేదు.ప్రస్తుతం అసలు వర్షాలు జాడలేకుండా పోయాయి.ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు అలస్యంగా ప్రవేశించడంతో ఈ ఏడాది జూన్‌లో లోటు వర్షపాతం నమోదైంది.జులైలో అధిక వర్షాలతో ఆ లోటు తీరిపోయింది.1972 ఆగస్టు తరువాత ఈ ఏడాది ఆగస్టులో అత్యల్ప వర్షపాత నమోదైంది.సాదారణంగా తెలంగాణలో 120 రోజులు వర్షకాలం ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడిస్తున్నారు.రాష్ట్రంలో 60నుంచి 70 రోజలు వర్షం,15రోజులు చొప్పున నాలుగు నుండి ఐదు దశల్లో వానలు కురుసా_యని చెప్పారు.అయితే ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాకే ఆలస్యంమైంది.దీంతో జూన్‌లో లోటు వర్షపాతం నమోదైంది.జులై చివరిలో వర్షాలు కురిసినా,ఆగస్టులో వరణుడు మొఖంచాటేశాడు.ఇది రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు.దీనికి ఎల్‌నిఓ ప్రధానకారణమని వారు చెబుతున్నారు.

**ఆందోళనలో అన్నదాతలు..** వర్షాలు కురుస్తాయని జిల్లా వ్యాప్తంగా రైతులు వివిద పంటలు వేశారు.అయితే అనుకొన్నంత స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎక్కడ ఎండిపోతాయోనని వారు ఆందోళన చెందుతున్నారు.జాడలేని వర్షాలతో పంటలు ఎండిపోవడానికి సిద్దంగా ఉన్నాయి.దీంతో రైతుల మనోవేధనకు గురవుతున్నారు.నెల రోజుల క్రితం కురిసిన వర్షాలతో చెరువులు,కుంటల్లోకి కాస్త నీరు వచ్చి చేరింది.అంతే మళ్ళీ వర్షాల జాడే లేదు.అయితే సెప్టెంబరులో మంచి వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంటున్నారు.దీంతో రైతులు అశతో ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న మేఘారెడ్డి

**పెబ్బేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం సుగూరు గ్రామానికి చెందిన మృతుడు తెలుగు బాలరాజు, అలాగే బుని యాదిపురం గ్రామానికి చెందిన ఈర పాగ బాలక్రిష్టయ్య పక్షవాతంతో బాధ పడుతున్న విషయాన్ని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో ఒక్కొక్కరికి రూ 5000 వేలు చొప్పున రూ 10 000వేలు రూపాయలను అందజేశారు. గురువారం నాయకులు కుటుంబసభ్యులకు పరామర్శించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్‌సాగర్, నరేందర్, నరసింహనాయుడు, రామ లక్ష్మణ్, మొగులయ్య, నాగన్న, బొగ్గుల సురేష్ యాదవ్ పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ కోకో పోటీకి రుక్మిణి ఎంపిక

**పెబ్బేరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన కావాలి చిన్న వీరస్వామి వీరమణి దంపతుల రెండవ కుమార్తె రుక్మిణి మలేషియాలో అక్టోబర్ నెలలో జరుగుతున్న కోకో పోటీ ల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక అమ్మాయిగా ఎంపిక కావడం జరిగిందని తండ్రి కావాలి చిన్న వీరస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఇంటర్నేషనల్ కోకో పోటీలకు ఎంపిక కావడం పట్ల రుక్మిణికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## కృష్ణయ్య మృతి పట్ల మెగారెడ్డి సంతాపం

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రేవల్లి మండలం శానాయిపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య అనే సీనియర్ నాయకుడి మృతి పట్ల వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి గురువారం సంతాపం వ్యక్తం చేశారు. ఆయన దశదినకర్మ సందర్భంగా శానాయిపల్లిలోని తన నివాసానికి చేరుకున్న మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. కుమారుడు మురళిని ఓదార్చి తమ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. మాజీ సర్పంచు సత్యశీ లరెడ్డి, జైపాల్‌రెడ్డి వనపర్తి మున్సిపల్‌కౌన్సిలర్ బ్రహ్మ మాచారి తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**వీపనగండ్ల, సెప్టెంబర్1, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలంలోని కల్వరాల గ్రామంలో గ్రామ సర్పంచ్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యేగా వచ్చే ఎన్నికలలో హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుందామని అదేవిధంగా ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సర్దార్, బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి, నరసింహ, కృష్ణయ్య, నరసింహ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, ఆగస్టు 31 ప్రభాతవార్త :** భూత్పూర్ మండల రైతుబంధు అధ్యక్షుడు కొత్త మొ ల్గర నర్సింహులు గౌడ్ కుమారుడు కిరణ్‌కుమార్‌గౌడ్ వివాహం గురువా రం జిల్లా కేంద్రం లోని ఏఎస్ఎన్ గా ర్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగిం ది. వివాహ మహోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయన సతీమణి ఆల మంజుల హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వ దించారు. కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వ రాజ్‌గౌడ్, ఎంపిపి ఛైర్మన్ కదిరె శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఛైర్మన్ నరేష్ గౌడ్, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, బో రింగ్ నర్సింహులు, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూరు అశోక్‌గౌడ్, మేకల సత్యనారాయణ, మూస బాలస్వామి, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, ఆగిరి సత్యం పాల్గొని నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు.

## ఘనంగా రాఖీపండుగ వేడుకలు

**దేవరకద్ర, ఆగస్టు 31 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం రాఖీపండుగ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్నలకు-చెల్లుళ్ళు, తమ్ముళ్ళకు-అక్కలు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకొన్నారు. దీంతో ఆయా గ్రామాలలో ప్రతి ఇంట్లో ఆడపడుచుల సందడి కనిపించింది. దేవరకద్ర మండలం డోకూర్ తపోవన్ పాఠశాలలో రాఖీపండుగ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. విధ్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని సోదరభావాన్ని చాటుకొన్నారు.



# అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

**ఉప్పునుంతల, ఆగస్టు 31 ప్రభాతవార్త :** గత మూడు రోజుల క్రితం వట్టె జానయ్య యాదవ్‌పై అక్రమంగా బనాయించిన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలంలోని తిప్పాపూర్ సమీపంలో ఉన్న శ్రీశైలం హైవేపై యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములుయాదవ్ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అక్రమంగా కేసులు బనాయించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన వట్టె జానయ్య యాదవ్ ఎదుగుదలను ఓర్వలేక మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అక్రమంగా 76 కేసులు బనాయించడం బిసిల ఎదుగుదలను తట్టుకోలేక ఇలాంటి కుట్ర పూరితమైన చర్యలకు పాల్పడడం తగదన్నారు. వెంటనే కేసులు ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, గట్టయ్య యాదవ్, రమేష్ యాదవ్, శ్రీను, గొడుగు పర్వతాలు యాదవ్, దేనిష్ సతీష్ యాదవ్, గణేష్ యాదవ్, సాయినాథ్‌యాదవ్, శివయాదవ్ పాల్గొన్నారు.



తిప్పాపూర్ శ్రీశైలం హైవేపై మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న యాదవ సోదరులు

# కుల వృత్తులుచేసే వారికి అండగా నిలిచిన ప్రభుత్వం

**● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**ధరూర్,ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండల కేంద్రలో బిసి కుల వృత్తుల వారికి 1లక్ష రూపాయల చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా మొదటి విడతలో మల్దకల్ మండల బిసి కులవృత్తు వారికి 48 మందికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఎప్పుడూ లేని విధంగా ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆలోచన చేయలేదు బడుగు బలహీన వర్గాల సాదక బాదలు బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం అన్ని మతాలు అన్ని కులాలను గౌరవిస్తూ వారు కూడా ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అని గర్వంగా చెప్పారు. గత ప్రభుత్వాలు కేవలం బిసిలను బలహీన వర్గాల వారిని ఒక ఓట్లు వేసే యంత్రాలుగానే ఉపయోగించుకోవడం జరిగింది. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ కులాలను గౌరవిస్తూ వారి కుల వృత్తులను పూర్వ వైబోగం వచ్చే విధంగా కృషిచేయడం జరుగుతుంది. మత్స్యకారులకు మోటార్ వాహనాలు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేసి చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి చేనేత భీమా ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం తరపున అందించడం జరుగుతుంది. కల్లు గీత కార్మికులకు అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి పింఛన్లు ఇచ్చామని, గొల్ల కురుమ సోదరులకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో స్వర్ణయాగం అన్నారు. సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. అనేకమైన సంక్షేమ పథకాలను సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టి పార్టీలకతీతంగాతెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎలాంటివి లేకుండా మధ్యవర్తి లేకుండా లబ్దిదారులు లబ్దిపొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, జడ్పీటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రఘువరన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ, స్థానిక ఎంపిటిసి శివలీల, దౌలన్న, ఆలయ కమిటి ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు, శ్రీనివాస్‌రెడ్డి, సర్వారెడ్డి, ప్రభాకర్‌గౌడ్, రంగస్వామి, వేణు, శ్రీరాములు, మోనేష్, మారోజు, రాఘవేంద్రరెడ్డి, ఆనంద్, హనుమంతురెడ్డి, అబ్రహం, మండలపార్టీ యూత్‌అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షుడు జాంపల్లి భరత సింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బిసి కులవృత్తులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



## చెక్‌పోస్టు ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 31 ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయనున్న రాష్ట్ర సరిహద్దు ప్రాంత చెక్ పోస్టులకు సంబంధించి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ రవి,డీఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి అలంపూర్ దగ్గర ర్యాలంపాడు బ్రిడ్జి ప్రాంతాలను, జాతీయ రహదారిపై పుల్లూరు చెక్ పోస్టు దగనగర చెక్‌పోస్టు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాక ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల తనిఖీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అలంపూర్, ఉండవెల్లి ఎస్సైలు రమేష్‌బాబు, బాలరాజులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యే, డిసిసిబి డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం

**ఉప్పునుంతల,ఆగస్టు31 ప్రభాతవార్త:** మండలంలోని సదగోడు గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేయడానికి ముఖ్య అతిథులుగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, డిసిసిబి డైరెక్టర్, ఉప్పునుంతల సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావును సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపిటిసి ఇటిక్యాల కవిత తిర్ప తిరెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## ధ్వజస్తంభం, నాభిశిల నవగ్రహాల ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభం, నాభిశిల ప్రతిష్ఠాపనలో పాల్గొన్న నాయకులు

**కృష్ణ,ఆగస్టు31 ప్రభాతవార్త:** మండలంలోని మురహరిదొడ్డి గ్రామంలోని పలు పూజా కార్యక్రమాలు ధ్వజస్తంభం, నాభిశిల, నవగ్రహాల ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత కొత్తకోట దయాకర్‌రెడ్డి తనయుడు కొత్తకోట సిద్ధార్థరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు. వారికి రాఖీపౌర్ణమిని పురస్కరించుకుని ఆడపడుచు రక్షబంధన్ రాఖీలు కట్టారు. వీరితోపాటు రవిందర్, రాకేష్, నరేష్, విష్ణు, సురెందర్, దేవప్ప, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి

**రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్న అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 31 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉదయాన్నే లేచి కొత్త బట్టలు ధరించి చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సోదరులకు రాఖీ కట్టి తమ అనుబంధాన్ని పంచుకున్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు రాఖీ కట్టిన సోదరి శ్రీదేవి రక్షాబంధన్ సందర్భంగారాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌కు ఆయన చెల్లెలు శ్రీదేవి రాఖీ కట్టారు. హైదరాబాద్, మంత్రుల నివాస సముదాయంలోని మంత్రిఇంటిలో రాఖీ కట్టి అన్న ఆశీర్వాదం తీసుకున్నారు.



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

**సత్యేశ్వర ఆశ్రమంలో:** బాదేపల్లి పట్టణంలో సత్యేశ్వర ఆశ్రమంలో గురు వారం రక్షాబంధన్ కార్యక్రమంలో ఉమన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి రక్షాబంధన్ కార్యక్రమంలో సోదరీ సోదరీమణులకు మానసిక వికలాంగులకు రాఖీలు కట్టినందుకు మానసిక ఆనందం సమాజంలో ఇంతకన్నా సేవ కార్యక్రమం దొరకదని అన్నారు.కార్యక్రమంలో దేవికరెడ్డి, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, ఆంజనేయులు, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.



## అనిరుద్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

**సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు31 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత అనిరుధ్‌రెడ్డి డబ్బులు ఉన్నాయన్న అహంకారంతో ఇష్టారీతిగా మాట్లాడుతూ సహించేది లేదని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డబ్బులతో రాజకీయం చేసేది అనువని, నీకు డబ్బు బలం ఉంటే మాకు ప్రజాబలం ఉందని అనిరుధ్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తాను జడ్చర్లలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చేయూత ఫౌండేషన్ పేరుతో వందలాది మందికి రక్తదానం చేశామని చెప్పారు. రాత్రి ప్రారంభించినప్పటి నుండి ప్రతిచోట సర్పంచ్‌ల మీద స్థానిక నాయకుల మీద వ్యక్తిగత విమర్శలు చేస్తూ వచ్చారని, ఇది సరైన విధానం కాదన్నారు. బిసిలు,ఎస్సీలు, ఎస్టీల మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జడ్చర్ల అనేది ఫ్రెండ్లీ రాజకీయాలకు అడ్డాగా ఉందని మల్లురవి, ఎర్రశేఖర్ లాంటి కాంగ్రెస్ నేతలు కూడా వ్యక్తిగత విమర్శలు చేయరన్నారు. వ్యక్తిగత విమర్శలు చేసి గొడవలు చేయించి క్రేజ్ పొందాలని చూడడం ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు.

## చిరుత దాడిలో మేక మృతి

**మూసాపేట,ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండలంలోని తుంకిల్‌పూర్ గ్రామానికి చెందిన బొంగుశివ మేకలను తుంకిల్‌పూర్ రోడ్డు పక్కలో మేకలు మేస్తూ ఉండగా చిరుతపులి మేకలపై దాడిచేసి ఒక మేకను చంపి వేసిందని మేకల కాపరి గ్రామసర్పంచ్ లక్ష్మణ్‌కు సమాచారమివ్వగా సర్పంచ్ అటవిశాఖ అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. ఘటన స్థలానికి ఫారెస్టు ఆఫీసర్ శ్రీనివాసులు వచ్చి మేకను పరిశీలించి ఇది కచ్చితంగా చిరుత దాడి చేసిందని నిర్ధారించారు.

## శివాలయానికి విరాళం అందజేత

**మూసాపేట,ఆగస్టు 31 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మూసాపేట గ్రామానికి చెందిన జయలక్ష్మి సుభాష్ చంద్రబోస్ తండ్రి కీ.శే నామాల చెన్నకిష్టయ్య జ్ఞాపకార్థం 1,11,111 లక్షల రూపాయలను భక్త మార్కండేయ శివాలయంలో గ్రానైట్ బండలు వేయడం కోసం విరాళంగా ఇచ్చారు. అల్లుళ్ళు క్రీ.శ మద్యంరాములు క్రి.శ.చిలివేరి ఆదినారాయణ గంధం జనార్ధన్, కొంకలి బాలరాజు, గోపు రవిందర్, మనవాళ్ల మహేష్, వేణుగోపాల్, డా. శంకర్, విష్ణు,సూర్యమోహన్,మనోహర్, శేఖర్, రఘు, ప్రవీణ్, లక్ష్మయ్య కుటుంబ సభ్యులందరు కలిసి దేవాలయ కమిటి సభ్యుల సమక్షంలో విరాళాలను అందజేశారు.పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవాలయ కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి శేఖర్,మండలబిసిసెల్ అధ్యక్షులుకొండల్, సీనియర్ నాయకులు మచ్చేందర్, మహెందర్, శ్రీనివాసులు, శ్రావణ్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని సన్నిధిలో భూత్పూర్ భజన మండలి సభ్యులు

**భూత్పూర్,ఆగస్టు 31 ప్రభాతవార్త :** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో గురువారం తిరుమలలో భూత్పూర్ భజన మండలి సభ్యులు కృష్ణయ్యగౌడ్, గొడుగు మూర్తయ్య, రామస్వామి, శ్యాంసుందర్, పరశురాం, చీపుర్ల సాయిలు తదితరులు తిరుమలేశుని అఖండ భజనలో పాల్గొన్నారు.

## అనుబంధాలకు ప్రతీకగా రక్షాబంధన్

**చిన్నచింతకుంట,ఆగస్టు 31 ప్రభాతవార్త:** నీవు నాకు రక్ష నేను నీకు రక్ష అంటూ జరుపుకునే ఆత్మీయ పండగ రక్షాబంధన్‌ను గురువారం మండల ప్రజలు సంతోషంగా జరుపుకున్నారు.ఈపండుగు అక్కాచెల్లెళ్ళు, అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుంది. ఎంత దూరాన ఉన్నాఎంత బిజీగా ఉన్నాప్రతి ఏటా జరుపుకునే పండగ రోజున అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలుకట్టి వారి అనుబంధాన్ని చాటుకున్నారు. సోదరుడు ప్రతి అడుగు గెలుపువైపు సాగాలని అలాగే ఉన్నత శిఖరాలకు చేరాలని కోరుకుంటూఆడపడుచులు రాఖీలుకట్టారు.దీనికి బదులుగా తన తోబుట్టువులకు ఏ కష్టం వచ్చినా కాపాడుతానని సోదరులు వాగ్దానం చేస్తూ కానుకలను ఇచ్చారు. ఈ పండుగను గ్రామాలలో ఆడపడుచులు తమ అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి సంతోషంగా జీవించాలని ఆశీర్వదించారు. చిన్నారులు సైతం తమ అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలోని గంగాభవాని ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది.

# ఘనంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే జన్మదినోత్సవం



చిన్నంబావిలో ఎంపిపి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కొల్లాపూర్/చిన్నంబావి,ఆగస్టు31 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి 46వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం కొల్లాపూర్ పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపూలె విగ్రహం నుంచి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎమ్మెల్యే అనుచరులు బైక్ ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బాణాసంచా పేల్చుతూ కొల్లాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శాలువా పూలబొకేతో శుభాకాంక్షలు తెలిపారు.అలాగే చిన్నంబావి మండలంలో సైతం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి చిన్నంబావి చౌరస్తాలోకేక్ కట్‌చేసి బాణాసంచా పేల్చి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు.అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు, చిన్నంబావి మండలంలో ఎంపిపి సోమేశ్వ రమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదన్నయాదవ్, సింగిల్‌విండో ఛైర్మన్ నరసింహారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేద ప్రజల బాంధవుడు సీఎం కేసీఆర్

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజల బాంధవుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని, తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల రైతుల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు.గురువారం 6వ రోజు పాదయాత్రలో భాగంగా మండల పరిధిలోని దాసుపల్లి, రాంరెడ్డిపల్లి, చిన్న ముద్దనూరు, జమిస్తాపూర్, నందిపేట, కార్వంగ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని, 24 గంటలవిద్యుత్, రైతుబంధు, రైతు భీమా,కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆసరా పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి,కేసీఆర్ కిట్‌లాంటి ఎన్నో సంక్షేమాలను అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. దేశంలోఏ రాష్ట్రంలో రైతులకు చేయనటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం అందించిందన్నారు. రైతుల అభివృద్ధి కోసంనూతన వ్యవసాయ పద్ధతుల పంటల మార్పిడి కోసం రూ.5వేల జనాభాకు రూ.30లక్షల వ్యయంతో రైతు వేధికలను ఏర్పాటు చేశారని, రైతులను పేద ప్రజలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముందుసుకొస్తుందన్నారు. సమావేశంలో డీసీసీబీ డరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ కొమ్ము మధు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మాధవరం హన్మంతురావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్‌రెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



పాదయాత్రలో వికలాంగ యువకుడితో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపండి

**● మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కొల్లాపూర్,ఆగస్టు31 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండల పరిధిలోని యన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న ఆగడాలకు విసిగి వేసారిన వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. యన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభిలాష్‌రావు అనుచరులు భారత ఎత్తున గ్రామం నుంచి ర్యాలీగా బయలుదేరి కొల్లాపూర్ పట్టణంలోని జూపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకుని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నియోజవకర్గంలోగత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధిని మరిచి రాజకీయ కక్షలతో అరాచక పాలన సాగిస్తున్నారని అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ తమ పార్టీలో చేరాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమంగా దొడ్డి దారిన సంపాదించినడబ్బులతో నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ కండువాలు వేస్తున్నారని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అరాచక పాలనకు దౌర్జన్యాలకు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీలోచేరి ప్రజల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామనికాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు అన్నారు.ఈ సందర్భంగా దాదాపు100 మందికి పైగా యువకులు, నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి యన్మన్‌బెట్ల గ్రామసర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జూపల్లి కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

# ఆరోగ్య బీమాతో కుటుంబానికి ధీమా

- **వైద్యారోగ్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**
- **రూ.5 లక్షల ఉచిత బీమా సద్వినియోగం చేసుకోవాలి**
- **గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**
- **ఉచిత ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమం ప్రారంభం**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు31 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య భీమా నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య భీమా అనేది ప్రతి వ్యక్తికి తప్పనిసరి అవసరమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ వల్ల కార్పొరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు రేషన్‌కార్డు తీసుకొచ్చి నమోదుచేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ లో పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పెంచుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులు వైద్యులు, సిబ్బందిని పెంచడం జరిగిందని అలాగే అన్ని రకాలవైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మ్యుమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావు సహాయ సహకారా లతో గద్వాల నియోజకవర్గం వైద్య ఆరోగ్య రంగాలతో పాటు అన్ని రంగా ల్లో అభివృద్ధి సాధిస్తామని, దీనికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకా రాలు కూడా కావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సి లర్లు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఉచిత ఆరోగ్య బీమాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## క్రమబద్ధీకరిస్తేనే విధుల్లో చేరుతాం..

**డిఎంహెచ్‌ఓకు తేల్చి చెప్పిన ఏఎన్ఎంలు**



సమ్మె వద్ద డిఎంహెచ్‌ఓకు రాఖీ కడుతున్న ఏఎన్ఎంలు

**వనపర్తి ప్రతినిధి,ఆగస్టు 31, ప్రభాతవార్త:** తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తేనే విధుల్లో చేరుతామని జిల్లా వైద్య అధికారి రవి శంకర్ రెండవ ఏఎన్ఎంలు స్పష్టం చేశారు. డిఎంఅండ్ హెచ్‌ఓ గురువారం ఏఎన్ఎంలు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. అనంతరం డిమాండ్లను అడిగారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కొందరు 20 ఏళ్లుగా మరికొందరు 16 ఏళ్లుగా పనిచేస్తున్నారని, రెగ్యులర్ అవుతుందని ఆశతో ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఐదు వేలకు పైగా రెండవ ఏఎన్ఎంలు ఉండగా సుమారు 2000 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేశారని అన్నారు. పరీక్షలు రాసే పరిస్థితి కూడా తమకు లేదన్నారు. నోటిఫికేషన్ రద్దు చేసి అందరిని ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని,పనిచేస్తున్న చోటే కొనసాగించాలని కోరారు.ఇదే విషయాలను లిఖిత పూర్వకంగా ఇవ్వాలని జిల్లా వైద్యాధికారివారికి సూచించగా, వారు రాసి ఇచ్చారు.టీకాలు వేయాలని శిబిరం వద్దకు..వనపర్తి సమ్మె శిబిరం వద్దకు గురువారం కొందరు పిల్లలనుతీసుకుని వచ్చారని ఏఎన్ ఎంలు తెలిపారు.సేవలు ఆగిపోయి ప్రజలుపడుతున్న ఇబ్బందికి ఇది ఉదా హరణ అని వారు చెప్పారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా ఉద్యోగా లను క్రమబద్ధీకరించి ఆగిపోయిన సేవలను పునరుద్ధరించాలని కోరారు.

## బీచుపల్లి కోదండ రామాలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు



రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు పాల్గొన్న భక్తులు

**ఇటిక్యాల,ఆగస్టు31 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామాలయంలో స్వామివారి పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం చివరిరోజు ఉత్సవాలు ముగిసినట్లు ఆలయ మేనేజర్ సురెంద్రరాజు తెలిపారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ప్రబంధ పారాయణం,మహా పూర్ణాహుతి, అనంతరం శ్రీలక్ష్మి హయగ్రీవ కళ్యాణం నిర్వహించారు. ఉత్సవాలను దేవాలయ అర్చకులు నారాయణ్ శిష్య బృందం ఆధ్వర్యంలో పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాగటూరు గ్రామానికి చెందిన శ్రీ దశరథం వారి కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టువస్త్రాలు, మాంగల్యాలు సమర్పించారు. ఆలయ ఉత్సవాలలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు.

## వివాహ వేడుకలకు హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కెఎస్ఆర్

**భూత్పూర్,ఆగస్టు31 ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన శేఖర్‌గౌడ్ వివాహం గురువారం అనంతలక్ష్మి గార్డెన్‌లో ఎంతో ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కెసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో ఇతర కాంగ్రెస్ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, హరియానాయక్,వేణు, నాగిరెడ్డి, నర్సింహులు, కృష్ణ పాల్గొన్నారు.



సూర్యపేటకు వెళుతున్న నాయకులు అరెస్టు చేసిన పోలీసులు

## బిఎస్‌పి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**జహీరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు జంగయ్య యాదవ్‌కు మద్దతుగా సూర్యపేటలో నిర్వహించే కార్యక్రమానికి బిఎస్‌పి అసెంబ్లి ఇంచార్జి సిద్దూ రావణ్ ఆధ్వర్యంలో బయలు దేరిన బిఎస్‌పి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్బంగా సిద్దూరావణ్ మాట్లాడుతూ తమ పోరాటం ఆరెస్టులను అడ్డుకోలేరని ప్రభుత్వానికి హెచ్చరించారు. త్వరలో రానున్నది బ్యాలెట్ యుద్ధమని ప్రజలు ఆ యుద్ధంలో ప్రభుత్వానికి తగు రీతిలో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి అసెంబ్లి ఇంచార్జి సతీష్, శ్రీనివాస్, మోజెస్, యాదగిరి, ప్రదీప్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

### బిఎస్‌పి ఇంచార్జి ముందస్తు అరెస్టు



బిఎస్‌పి ఇంచార్జిని ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

**కంగ్టి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** సూర్యపేటలో జరిగిన సంఘటనకు బయలు దేరిన నారాయణఖేడ్ బిఎస్‌పి ఇంచార్జి బోర్గి భీమన్నను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బిఎస్‌పి ఇంచార్జితో పాటు నాయ కులు రవీందర్‌సింగ్, వాలునాయక్ వగ్గే రాజు ఓంకార్‌లను ఎస్ఐ నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసకుని పోలీసు ఠాణాకు తరలించారు.

### ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



సామూహిక సత్యనారాయస్వామి వ్రతాలు జరుపుకుంటున్న దంపతులు

**చౌటకూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సరాప్‌పల్లి గ్రామంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తి శ్రద్దలతో వైభవంగా ఆచరించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన 11 మంది దంపతులచే వ్రతాన్ని నిర్వహించారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రాతాన్ని గ్రామస్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని వ్రతాన్ని కనులార వీక్షించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సీనియర్ అసిస్టెంట్‌కు ఘనంగా వీడ్కోలు

**ఝరాసంగం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి స్వచ్ఛంద పదవీ విరమణ పొందిన ఎండి వాహిదుద్దీన్‌కు గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, ఎంపిపి ఉపాధ్య క్షులు మక్సూద్, ఎంపిడిఓ మహేష్, ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాది హామి సిబ్బంది పాల్గొన్నారు.

### ధర్మానాయక్‌కు మాజీ డిప్యూటీ సిఎం ఆర్థిక సహాయం

**పుల్కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మీసాగర్ హనుమాన్ తండాకు చెందిన ధర్మనాయక్ ఆనారోగ్యంతో ఆసుపత్రి పాలై చికిత్స అందుకుంటున్నాడు. ధర్మనాయక్ ఆనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా తన అనుచరులతో ధర్మనాయక్‌కు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా చేశారు. కార్యక్రమంలో నాయకులు హరినాయక్ రాథోడ్, సంగారెడ్డి, దుర్గేందర్ నాయక్ ఉన్నారు.

### షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలి




బిక్షాటన చేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు

**సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 31 ,ప్రభాతవారత్త:**
తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ సెకండ్ ఎఎన్ఎంలు చేపట్టిన నిరవదిక సమ్మె గురువారం 16వ రోజుకు చేరుకుంది.ఈరోజు సమ్మెలో పాల్గోన్న ఎఎన్ఎంలు బిక్షాటన చేశారు.రెగ్యూలరరైస్ చేయాలని తాము కోరుతుంటే, ప్రభుత్వం తమకు షోకాజ్ నోటీసులు ఇచ్చి మనస్థాపానికి గురి అయ్యేలా చేస్తోందని అన్నారు. ఇచ్చిన నోటీసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్ ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్యామల, లలిత,రాములమ్మ,కమల తదితరులు పాల్గోన్నారు.

## సూర్యపేటకు వెళుతున్న నాయకుల అరెస్టు

**న్యాల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** బిఎస్‌పి రాష్ట్ర ఆధిష్టానం పిలుపు మేరకు సూర్యపేటకు వెళుతున్న నాయకులను గురువారం హద్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామానికి చెందిన బేగరి రాహుల్, మండలంలోని టేకూర్ గ్రామానికి చెందిన పుండికూర సంగ్రామ్, సంగపోళ్ళ శ్రీకాంత్, పుండికూర బస్వరాజ్, మొగులిపువ్వ డేవిడ్, మేతరి చంద్రయ్య, బేగరి శ్రీనివాస్, మొగులిపువ్వ సందీప్‌కుమార్‌లు సూర్యవపేటకు వెళుతున్న క్రమంలో మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో అదుపులోకి తీసుకుని హద్నూర్ ఠాణాకు తరలించారు. సాయంత్రం స్వంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు.

### ఫోటోగ్రఫీ అవార్డులు

ప్రముఖ గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో ఇమాజిన్ స్మార్ట్‌ఫోన్ ఫ్రోటో గ్రఫీ అవార్డ్స్‌ను విడుదల చేసింది. స్మార్ట్‌ఫోన్ ఫోటోగ్రఫీ కళను సెలబ్రెట్ చేసుకోవడానికి ఎలివేట్ చేయడానికి ఈ అద్భుతమైన ఫ్రోటోగ్రఫీ ఫోటీ రూపొందించబడింది. ఆపరేషన్ ఎక్స్‌పర్ట్ వార్నర్ బ్రదర్స్ డిస్కవరీతో బాగస్వామ్యం కుదుర్చుకుని ఫ్రోటోగ్రఫీ ఔత్సాహికులు తమ సృజనాత్మకత దృక్పథాన్ని వారి పరికరాల లెన్స్ ద్వారా ప్రదర్శించడానికి ఒక ప్రత్యేక వేదికను అందించడం ఈ అవార్డుల లక్ష్యం.



రాష్ట్ర మంత్రి హరీష్‌రావుకు రాఖీ కడుతున్న జడ్పీటిసి పైతర మీనాకి



బిజెపి నాయకుడికి రాఖీ కడుతున్న తోబుట్టువు



హద్నూర్‌లో సోదరులకు రాఖీలు కడుతున్న సోదరీమణులు



కౌడిపల్లిలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**మునిపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని గురువారం మండల జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షిసాయికుమార్ బిఆర్ఎస్ ప్రముఖులకు రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, చంటి హృదయ కిరణ్‌లకు హైద్రాబాద్ లోని వారి వారి నివాస గృహాల్లో శాలువాలతో సత్కరించి రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

### కౌడిపల్లిలో..

**కౌడిపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** అన్నా-చెల్లెల్లు, అక్క-తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిల్చిన రక్షా బంధన్ వేడుకలను రాఖీ పౌర్ణమి శుభదినాని పురస్కరించుకోని గురు వారం నాడు కౌడిపల్లి మండల వా ్యప్తంగా సోదరిమణులు తమ సోదరులకు రాఖీలను కట్టిన రాఖీ పౌర్ణమి మహోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి సోదరిమణులు నూతన వస్త్రాలను ధరించి, తమ అన్న, తమ్ములకు రాఖీలను కట్టడానికి తనతో పాటు ఏడుఅడుగుల వేసిన భర్తతో పాటు పుట్టింటికి వచ్చి రాఖీలు కట్ట ఆనందోత్సవంగా పండుగను జరుపుకున్నా రు. తొడబుట్టిన సోదరిమణులకు బోట్టు పసుపు, చీరే సారేలు ఇవ్వగా, తన పుట్టి నింటిని చల్లా చూడాలని ఆ భగవంతునుతో ప్రారిస్థు సోదరులను ఆశీర్వాదించారు. భారత దేశ వ్యాప్తంగా ఈ రాఖీ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ప్రతి యేట జరుగుతుంది. సోదరిమణులు రాఖీలకు ఎంత ధర అయ్యిన వెచ్చించి రాఖీలను క్రయం చేసి సోదురులకు రాఖీలను కట్టి పండుగను సోదర సోదరిమణులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. కాగా కౌడిపల్లి గ్రామంలో కౌడిపల్లి-చిలిపిచెడ్-కోల్చారం ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మనోహర్ గౌడు ముద్దుల కూతురు తన సోదరులకు తమ ఇంట్లో రాఖీ కట్టి, స్వీట్లు పెట్టి, మంగళ హారితిలు ఇచ్చి ఘనంగా రాఖీ పండుగను జరుపుకోవడం జరిగింది. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి, కౌడిపల్లి ఎంపిటీసీ కాలేరు శివాంజనేయులు, పలు వ్యాపారస్థులు, పేద, ధనిక తేడా కుండా రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### పుల్కల్‌లో..

**పుల్కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షా బంధన కార్యక్రమాన్ని గురువారం ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు తమ సోదరులకు రాఖీలకు కట్టి మిఠాయిలు తినిపించి ఆశీర్వదించి సోదరులచే కానుకలు అందుకున్నారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని పుల్కల్, చౌటకూరు మండలాల్లోని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. అత్తారింటికి వెల్లిన అడపడుచులు తమ పుట్టింటికి చేరుకుని సోదరులకు రాఖీలు కట్టారు.

### ఎమ్మెల్యే పండగ శుభాకాంక్షలు

రఖీ పండగను పురస్కరించుకుని గురువారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నియోజకవర్గ ప్రజలకు రక్షా బంధన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకురి రాఖీలు కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

### న్యాల్‌కల్ మండలంలో..

**న్యాల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రక్షా బంధన్ కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో సంతోషాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు తమ పుట్టింటికి, ఉద్యోగాల కోసం వలస వెళ్లిన వారు ఉద్యోగాలకు సెలవులు పెట్టుకుని తమ స్వగ్రామాలకు చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి నోటిని మిఠాయిలతో తీపి చేసి ఆశీర్వదించి సోదరుల నుంచి కానుకలు అందుకుని పండగను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పౌర్ణమితో ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారా యి.

### సోదరులకు రాఖీ కట్టిన కార్పోరేటర్

**రామచంద్రాపుం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి తన సోదరుడు సమరసింహారెడ్డికి రాఖీ కట్టి ఆశీర్వదించారు. సోదరుడికి రాఖీ కట్టి నోటిని మిఠాయితో తీపి చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

### మనూర్ మండలంలో..

**మనూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. అత్తారింటికి వెళ్లిన మహిళలు తమ పుట్టింటికి చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి నోటిని స్వీట్లతో తిపి చేసి ఆశీర్వదించి పండగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టుకున్న సోదరులు తమ సోదరీమ ణులకు కానుకలు అందించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

### పాపన్నపేట మండలంలో..

**పాపన్నపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షా బంధన్ పర్వదినాన్ని మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఆత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు, ఉద్యోగాల కోసం వలస వెళ్లిన వారు తమ తమ గ్రామాలకు చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలతో నోటిని తీపి చేసి ఆశీర్వదించి పండగు శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి చేరుకుని అమ్మవారి దర్శించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.



సోదరుడికి రాఖీ కడుతున్న భారతీనగర్ కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి



సోదరుడికి రాఖీలు కడుతున్న సోదరీమణులు

## ముఖం చాటేసిన వరుణుడు

### ఆందోళనలో అన్నదాతలు



రైతులు సాగు చేస్తున్న పంటలు ఎండిపోతున్న దృశ్యం

**కంగ్టి, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండలంలో వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. రైతులు సాగు చేసిన పంటలు అనావృష్టితో ఎదుగుదల లేక నీరసించిపోతున్నాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు 58వేల 469 ఎకరాల్లో పంటలను సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు రికార్డులు దృవీకరిస్తున్నాయి. 22వేల 928 ఎకరాల్లో పత్తి, 13వేల 705 ఎకరాల్లో సోయ, 13వేల 220 ఎకరాల్లో కంది, 1837 ఎకరాల్లో మినుము, 1838 ఎకరాల్లో పెసర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. రైతులు వరాధార పంటలు సాగు చేస్తుండటం, వరుణులు కానరాకుండా పోవడంతో పంటలు ఎదగలేక అక్కడే ఎండుముఖం పడుతుంటంతో రైతులు ఏమి చేయాలో తెలియన అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బసవేశ్వర ప్రాజెక్టు ఎప్పుడు నిర్మాణం అయి తాము సాగు చేసుకుంటున్న పంటలకు సారు నీరు అందిస్తారో అని రైతులు ఎదురుచూస్తున్నారు. జులైలో అధిక వర్షంతో, ఆగస్టులో వర్షాభావంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

**పెద్దశంకరంపేట, ఆగస్టు31 ప్రభాతవార్త:**
పెద్దశంకరంపేటలో గురువారం విగ్రం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరం గురించి ముందుగానే విస్తృత ప్రచారం చేయడంతో పెద్దఎత్తున వివిధ గ్రామాల నుంచి హాజరైన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. శిబిరం నిర్వహణ పట్ల రోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విగ్రం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు ఛైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విగ్రం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడమే ఈ ట్రస్టు ముఖ్య ఉద్దేశం అన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలను ఈ ట్రస్టు ద్వారా చేపడుతామని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. ఈ వైద్య శిబిరానికి సమకరించిన సన్ సీడ్ ఆసుపత్రి కుషాయిగూడ యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్‌గౌడ్, కృష్ణమూర్తి, రాజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపి బిబి పాటిల్‌కు రాఖీ కడుతున్న జడ్పీటిసి సభ్యురాలు స్వప్న భాస్కర్

## జర్నలిస్టు ఆత్మహత్య.. ఖాజా విరాహత్ అలీ పరామర్శ

**గజ్వేల్, ఆగస్టు 31 (ప్రభాతవార్త):** గజ్వేల్ కేంద్రంగా ఓ దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టు వేణుమాధవ్(34) బుధవా రం సాయంత్రం పట్టణంలోని ఎర్రకుంటలో శవమై కనిపించాడు. సోమవారం ఉద యం ఇంటి నుండి బయటకు వెళ్ళిన వేణు బుధవారం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా పట్టణ శివారులోని ఎర్రకుంట చెరువులో మృతదేహాన్ని కనుగొన్నారు. జర్నలిస్టు వేణుమాధవ్ ఆత్మహత్యకు కారణం ఆన్‌లైన్‌లో అప్పుల భారం ఎక్కువ కావడమేనని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వేణుమాధవ్‌కు భార్యతో పాటు రెండేళ్ళలోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఖాజా విరాహత్‌అలీ గజ్వేల్‌కు చేరుకొని వేణుమాధవ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజే సంఘంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడని, వేణు అకాల మరణం తీరని విషాదాన్ని మిగిల్చినట్లు తెలిపారు. వేణు కుటుంబానికి తాము అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు. వేణు ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విరాహత్ అలీతో పాటు గజ్వేల్ పట్టణంలో ఉన్న పలువురు జర్నలిస్టులు వేణు మృతదేహాన్ని పరిశీలించి సంతాపం తెలిపారు.

## ఐటిఐలలో ప్రవేశానికి గడువు పొడిగింపు

**సంగారెడ్డి మున్సిపాలిటి ఆగస్టు 31 ,ప్రభాతవారత్త:**
ప్రభుత్వ ఐటిఐలలో ప్రవేశం కోరకు దరఖాస్తు గడువును సెప్టెంబరు 2,వరకు పొడిగించినట్లు సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ కె.రాజేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులైన విద్యార్థిని,విద్యార్థులు అన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మట్కా నిర్వాహకుడి అరెస్టు

**న్యాల్‌కల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మట్కా జూదం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి రాము నాయుడు పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని రాజోలా గ్రామానికి చెందిన డప్పూర్ కిష్టాగౌడ్ (38) మట్కా నిర్వహస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుని కిష్టాగౌడ్‌ను అదుపులోకి తీసుకుని మట్కా బుక్కీని, 3వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము నాయుడు పేర్కొన్నారు.

## మండల ప్రజలకు ఎస్ఐ రాఖీ శుభాకాంక్షలు

**ఝరాసంగం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మండల ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు ఠాణా పరిధిలోని ఆయా గ్రామాల నుంచి ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఠాణాకు చేరుకుని ఎస్ఐ, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, సిబ్బందికి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందది గోపాల్‌రెడ్డి, సాయికృష్ణ, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## గొల్లకురుమల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### -ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, ఆగస్టు 31 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని గొల్లకురుమలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రెండవ విడత 19 యూనిట్ల గొర్రెల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్‌రెడ్డి గొల్లకురుమలకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్లకురుమల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ రాయితీపై గొర్రెలను పంపిణీచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఉన్న గొల్లకురుమలకు దశల వారీగా గొర్రెలను అందిస్తున్నారని, దీని ద్వారా గొల్లకురుమలు స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు భూమ విజయ్‌కుమార్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి, పిఎసిఎస్ డైరెక్టర్ జశ్వంత్‌రెడ్డి, గ్రామ రైతుబంధు అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సత్యనారాయణ, యాదవ సంఘం అధ్యక్షుడు కనకయ్య, ఎస్సీసెల్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు దేవదానం, కనకయ్య, శివారెడ్డి, భూపతిరెడ్డి, పోచయ్య, గోపాలమిత్ర సర్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



గొర్రెలు పంపిణీ చేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



కేతకి ఆలయానికి బెంచీలు, టేబుల్‌లు అందచేసిన దాతను సన్మానిస్తున్న అర్చకులు

## కేతకి ఆలయానికి దాత గణేశ్ సహకారాం

**ఝరాసంగం, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువన్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి చాపోలి గ్రామానికి చెందిన గణేష్ మద్రేవార్ బెంచీలు, టేబుల్‌లను అందచేశారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి నిత్యం భక్తులు వస్తూ ఉంటారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయ ఆధ్వర్యంలో, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అన్నదానంను భక్తులు నిల్చుని భోజనం చేయాల్సి వస్తుండటంతో దాత గణేశ్ భక్తుల కష్టాలను కడతేర్చేందుకు అవసరమైన బెంచీలు, టేబుల్‌లను ఆలయానికి అందచేశారు. అంతకు ముందు దాత గణేశ్ ఆలయంలో ఆర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దాత గణేశ్‌కు ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందించి జ్ఞాపికను అందచేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసవయ్యస్వామి, రికార్డు అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసీ అందజేసిన ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి




ఎల్‌వోసీ అందజేస్తున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు331 ప్రభాతవార్త:**
మెదక్ మండల పరిధిలోని రాజ్‌పల్లి గ్రామానికి చెందిన వై. అరుణ్ తండ్రి వై. దుర్గేష్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2,50,000 ఎల్‌వోసీ నిమ్స్ హాస్పిటల్‌కు మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్‌వోసీ పత్రాన్ని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, మెదక్ మండల రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు ఎలక్షన్‌రెడ్డి, దొంతి నారాయణ ఉన్నారు.

## కొల్చారంలో ఘనంగా రక్షాబంధన్



తమ్ముడికి రాఖీ కడుతున్న అక్కాచెల్లెలు

**కొల్చారం, ఆగస్టు31 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్చారంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్లు రాఖీలు కట్టుకుని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అక్కా, చెల్లెళ్లు అన్న, తమ్ముళ్లకు హారతి ఇచ్చి స్వీట్లు తినిపించి రాఖీలు కట్టారు. ప్రేమానురాగాలకు, ఆప్యాయతకు ప్రతీకైన రాఖీ పండుగను ప్రజలందరూ ఘనంగా జరుపుకున్నారు.